




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 14 జూన్ 2025


# బెల్ట్ షాపులకు అడ్డా వాణి నగర్ గడ్డ

- వాణి నగర్ లో జోరందుకున్న బెల్టు షాపులు
- 24 గంటలు- మద్యం షాపుల ఓపెన్
- వాణి నగర్ చుట్టూ పరిశ్రమలు
- విధుల్లోకి వెళ్లాలంటే జంకుతున్న మహిళలు
- మద్యం ఆకతాయిలతో బెంబేలు చెందుతున్న కాలనీ ప్రజలు
- ఎవరికైనా చెప్పుకోండి షాపులు బంద్ చెయ్యం
- ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న దృశ్యం
- పట్టి పట్టించుకోని పోలీసు యంత్రాంగం
- మితిమీరి పోతున్న మందుబాబులు
- నిత్యం వాణి నగర్లో లొల్లి లొల్లి



- 12 బెల్ట్ షాపులు ఉన్న ఏ ఒక్క బెల్ట్ షాపు ని సీజ్ చేయని అధికారులు

మిగతా 5లో

## జిల్లా నూతన కలెక్టర్ గా పి. ప్రావీణ్య ఐఏఎస్ బాధ్యతలు స్వీకరణ





సంగారెడ్డి మేజర్ న్యూస్....సంగారెడ్డి ఐబి గెస్ట్ హౌస్ కి చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్ డి ఓ రవీంధర్ రెడ్డి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన జిల్లా కలెక్టర్ గా పి. ప్రావీణ్య, ఐఏఎస్, శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారైన పి. ప్రావీణ్య గతంలో హనుమకొండ జిల్లా కలెక్టర్గా, అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా, జిహెచ్ఎంసి అదనపు కమిషనర్గా అనేక పరిపాలనాత్మక బాధ్యతలు నిర్వహించారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ



సంగారెడ్డి మేజర్ న్యూస్ : వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజులో 50 శాతం రాయితీ ప్రకటించింది. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా విద్య అధికారి వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. సంగారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని సంగారెడ్డి జిల్లా విద్యాశాధికారి (డీఈఓ) వెంకటేశ్వర్లు యాజమాన్యాలను కోరారు. దీనికి సంబంధించి ఉత్తర్వులను జూన్ 11న విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో 50 శాతం వరకు ఫీజులో రాయితీ కల్పించాలని సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సాయినాథ్, ఉపాధ్యక్షులు ఎర్ర. వీరేందర్ కోరారు. దీనికి డీఈవో వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించారు. వెంటనే ఉత్తర్వులు జారీ చేశారు. ఏదైనా పాఠశాల యాజమాన్యం వినకపోతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉత్తర్వులు జారీ చేయడం పట్ల డీఈవో వెంకటేశ్వర్లుకు సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సాయినాథ్, కార్యదర్శి ఎర్ర. వీరేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సాయినాథ్ మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని సంగారెడ్డి జిల్లాలోని జర్నలిస్టులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 30 వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా సొంత నిధులతో మొరం ఏర్పాటు

: కాంగ్రెసు నేత చంద్రిక కర్నాకర్





మిగతా 5లో

## శ్రీ చైతన్య కార్పొరేట్ దోపిడీకి విద్యార్థులు బలి



- శ్రీ చైతన్య ఫీజుల భారం తల్లిదండ్రుల కష్టాలు
: శ్రీ చైతన్య విద్యాలయాన్ని సీజ్ చేసిన ఎంఈఓ

- విద్య వ్యాపారంపై ప్రజల ఆగ్రహం
- విద్య విలువ లేకుండా భారీ ఫీజులు

మిగతా 4లో



### విద్యార్థుల ఇంటింటికి వెళ్లి వెళ్ల కరపత్రం ద్వారా

## మా పాఠశాలకు పిల్లలను పంపాలని అవగాహన


తూప్రాన్: మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా ఎఫ్ ఎల్ ఎన్ ఆధారిత బోధన ఉంటుందని, నిరంతర సమగ్ర మూల్యాంకనము సిసిఈ అమలు చేస్తామని, ప్రతినెల మూడవ శనివారము ఉదయం 9 గంటలకు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వెనుకబడిన తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించడం జరుగుతుందని, బి గ్రేడ్ మరియు సి గ్రేడ్ విద్యార్థులకు ఏఐ కంప్యూటర్ ఆధారిత విద్యాబోధన చేస్తామని, ప్రైవేటు బడి కన్నా మెరుగైన విద్యా బోధన, వ్యక్తిగత , నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, విద్యార్థులకు డాక్టర్లచే ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని, అనుపవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్య బోధన ఉంటుందని, ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణ ఉంటుందని, ఇంగ్లీష్ మీడియం లోనే విద్య బోధన ఉంటుందని, తల్లిదండ్రులకు తెలియజేసి మీ పిల్లల భవిష్యత్తు కోసం మా పాఠశాలకు మీ పిల్లలను పంపమని



తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ ఉపాధ్యాయులు జ్యోతి ,వనిత, శ్రీ వాణి, పద్మ, నరేష్ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల్ బాన్సువాడ గ్రామానికి చెందిన గైని కుమార్ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 13,500 రూపాయల చెక్కును శుక్రవారం లబ్ధిదారునికి అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అలాగే నిజాంపేట్ మండల్ మునిగేపల్లి గ్రామానికి చెందిన కృష్ణవేణి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 36,000 రూపాయలు చెక్కును లబ్ధిదారులకు శుక్రవారం అందజేసిన నా,ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్లు నవాబ్ పటేల్, సాయిలు, గోపాల్ రెడ్డి నాయకులు అల్లమయ్య, నర్సింలు, సంగయ్య, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన దాబా హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల కేంద్రంలో నర్సింలు బ్రదర్స్ నూతనంగా ఏర్పాటు చేసిన జై దుర్గ భవాని ఫ్యామిలీ రెస్టారెంట్ మరియు దాబా హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ నాగేందర్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ర్యాకల గోపాల్, మాజీ ఎంపీటీసీ రాజు, మన్నాన్, మల్లేష్, విఠల్ అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమర్నాథ్ సేవా సమితి సేవలతో సిద్దిపేట పేరు దేశ వ్యాప్తం

### మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేటలో అమర్నాథ్ అన్నదాన సేవా సమితి వారి ఆధ్వర్యంలో అమర్నాథ్ యాత్రికులకు అందించే అన్నదానం సరుకుల వాహన పూజలో పాల్గొన్న మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నదానానికి మించిన దానం మరొకటి లేదన్నారు. ఆకలితో ఉన్నవాడికి అన్న పెడితే దాంట్లో దొరికే తృప్తి ఎక్కడ దొరకదని ఎముకలు కొరికే చలిలో వేడి వేడిగా పట్టెడు అన్నం దొరికితే అది అమృతంలా ఉంటుందన్నారు.అమర్నాథ్ యాత్రకు వెళ్లే భక్తులకు అన్నదానం చేసే అవకాశం మన సిద్దిపేట వాసులకు కలగడం నిజంగా అదృష్టమేనని కేదార్నాథ్ అన్నదాన సేవాసమితి,అమర్నాథ్ అన్నదాన సేవా సమితి చేసిన కార్యక్రమాలు విశ్వవ్యాప్తం అయ్యాయని చెప్పారు. ఒకప్పుడు సిద్ధిపేట తెలుగు రాష్ట్రాల వరకే ఆదర్శంగా ఉండేది ఇప్పుడు యావత్ దేశానికి సిద్ధిపేట సేవా గుణం తెలుస్తుందన్నారు.మనిషి ఎక్కువ రోజులు బతకాలంటే కావలసింది ఆస్తులు,అంతస్తులు కాదని ఆనందం,తృప్తి,పది మందికి మంచి చేశాననే సంతృప్తి ఎంతో గొప్పదని తెలిపారు.ఈ భూమి మీద మనిషి శాశ్వతం కాదని తాను సంపాదించుకున్న పేరు ప్రఖ్యాతులు శాశ్వతంగా నిలుస్తాయన్నారు.

సేవా తత్వంలో సిద్దిపేట పేరు దేశమంతా వినిపించాలని అందుకు మనమందరం కలిసి మరిన్ని సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫార–ఖ్ హుస్సేన్,ప్రముఖ పురోహితులు ఉమాపతి రామేశ్వర శర్మ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ,కడవేర్గు రాజనర్సు,టిపిసిసి సెక్రెటరీ గంప మహేందర్,పలువురు ప్రతినిధులు,అమర్నాథ్ అన్నదాన సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాస కార్యక్రమం



రామచంద్రపురం మేజర్ న్యూస్ తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లెపల్లి బుచ్చిరెడ్డి చైర్మన్ వడ్డే నర్సింలు ప్రాథమిక ఉపాధ్యాయుడు గణేష్ భాస్కర్ విద్యార్థులు వారి తలరంగులు తదితరులు పాల్గొన్నారు

## రైతులు భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుకోవాలి

### - తహసిల్దార్ సరస్వతి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం ఏటిగడ్డ సంఘం గ్రామంలో శుక్రవారం నాడు తాసిల్దార్ సరస్వతి భూ భారతి రెవెన్యు సదస్సులో భాగంగా రైతుల వద్ద నుండి దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్నా కూడా రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు తీసుకొని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూ భారతి ద్వారా రైతులకు ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా ఈ చట్టం పనిచేస్తుంది అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు ఏవైనా పొరపాట్లు ఉంటే సరిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కూల్చారం పోలిస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ

**: జిల్లా ఎస్.పి .వి.శ్రీనివాస రావు ఐ.పి.ఎస్**

**- విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవు**

**- నిరంతరం వాహన తనిఖీలు చేసి రోడ్డు ప్రమాద నివారణ కు కృషి చేయాలి**

**- సైబర్ నేరాల పై ప్రజలకు నిరంతరం అవగాహనా కల్పించాలి**




ల్చారం మేజర్ న్యూస్...: మెదక్ జిల్లా కొల్చారం మండలం జిల్లా ఎస్పీ శ్రీ.డి.వి. శ్రీనివాస రావు ఐ.పి.ఎస్ కూల్చారం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్.ఐ గౌసోద్దీన్ గారు జిల్లా ఎస్.పి శ్రీ.డి.శ్రీనివాస రావు ఐ.పి.ఎస్ కి వివరించారు. పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో కల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని సిబ్బంది అంకితభావంతో విదులు నిర్వర్తించాలని కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. అలాగే ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియామాలు పాటించాలని తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. అలాగే బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్.పి గారు స్టేషన్ అధికారులకు , సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీస్పీ శ్రీ. ప్రసన్న కుమార్ మరియు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీ సందీప్ రెడ్డి కొల్చారం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: బడిబాట కార్యక్రమంలో భాగం కుకునూరుపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సామూహిక అక్షరాభ్యాస ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపీడీవో రాంప్రసాద్ ఎంఈఓ బచ్చలి సత్తయ్య,గజ్వేల్ ఎంఈఓ కృష్ణ,సమగ్ర శిక్ష సిద్దిపేట జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ భాస్కర్ హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు తల్లిదండ్రులకు ఘనంగా స్వాగతం పలికారు. చదువుల తల్లి సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి జ్యోతిని వెలిగించి కొబ్బరికాయ కొట్టి, చిన్నారులతో పలక బలపం అందజేసి వారి చేతులాతో సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు స్వరూప,రాణి,శంకరయ్య ,నాగరణి ప్రియ,పాల్గొన్నారు.



## అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి రాధా కిషన్

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి శ్రీ డి.రాధా కిషన్ హాజరై చిన్నారులచే అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో బడి ఈడు పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, అందుకోసం ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులతో కలిసి





సహకరించాలని కోరారు.. ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సాంగని యాదగిరి, మాజీ ఎంపీటీసీ బాల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రమేష్, గ్రామ కార్యదర్శి వెంకట నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులుసతీష్ కుమార్,ఉపాధ్యాయ సిబ్బంది మోహన్,మమత,నవీన్ రత్నాకర్, జ్యోతిలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన మెదక్ ఆర్డీవో రమాదేవి


రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో నూతన పోలింగ్ కేంద్రాన్ని మెదక్ ఆర్డీవో రమాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెంకటాపూర్ కె గ్రామంలో గతంలో ఒక పోలింగ్ కేంద్రం ఉండేదని ప్రస్తుతం 1200 పై చిలుకు ఓటర్ జనాభా ఉండటంతో నూతనంగా 220/7ఏ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చూసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ, ఆర్ ఐ ఇమాద్,తదితరులు పాల్గొన్నారు.



# 800 ఏళ్ల చరిత్ర గల విగ్రహం

**- చారిత్రక ఆధారాన్ని కాపాడుకోవాలి : కొలిపాక శ్రీనివాస్, తెలంగాణ కొత్త చారిత్రక బృందం చరిత్రకారుడు**

మేజర్ న్యూస్, నంగునూరు: సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట అర్బన్ మండలంలోని వెల్కటూర్ గ్రామంలో ఉన్న మారకమ్మ విగ్రహం వయసు 800 సంవత్సరాలు. ఈ విషయం విగ్రహం పీఠం మీద చెక్కిన శాసనం ద్వారా తెలుస్తోందని కొత్త తెలంగాణ చారిత్రక బృందం సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ తెలిపారు. ఎనిమిది శతాబ్దాల(800 వందల ఏళ్ల) కిందట కాకతీయ సామ్రాజ్యంలో ఈ విగ్రహాన్ని ప్రతిష్టించినట్లు తెలుస్తోంది. కాకతీయుల పాలనలో క్రీ.శ.1225 ఈ విగ్రహాన్ని ప్రతిష్టించారు. కాకతీయ సామ్రాజ్యంలో 1225 జూన్ 14 తేదీన వెల్కటూరు గ్రామంలో ఈ దేవత విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ దేవత పేరు మారకమ్మ అని చెక్కి ఉండడం మరొక విశేషం. ఇంత ముందు ఇది రోడ్డు పక్కన భూమిలో కూరుకొని ఉండేది. గుడి కట్టడం కోసం విగ్రహాన్ని బయటకు తీయించారు. విగ్రహం ముక్కు ధ్వంసం



కావడంతో విగ్రహాన్ని గుడి కట్టకుండా అలాగే ఉంచారు. ఎనిమిది శతాబ్దాల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ విగ్రహం ప్రస్తుతం పోచమ్మ దేవాలయం వద్ద రహదారి పక్కన ఎండకు ఎండుతూ వానకు తడుస్తోంది. ఇప్పటికైనా ఈ విగ్రహాన్ని ఏదైనా దేవాలయం కప్పు కిందకు చేర్చి, గ్రామ చరిత్రకు లిఖిత పూర్వక ఆధారం అయిన దీనిని రక్షించుకోవాలని కొత్త తెలంగాణ చరిత్ర బృందం చరిత్ర కారుడు కొలిపాక శ్రీనివాస్ గ్రామస్తులను కోరారు.

## విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన

### జిల్లా సర్పంచుల సంఘం మాజీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ పటేల్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేసవి సెలవుల అనంతరం గురువారం నాడు తిరిగి ప్రారంభమైన రాయికోడ్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరాఫరా చేసిన ఉచిత ఏకరూప దుస్తులు శుక్రవారం నాడు ఆయన చేతుల మీదగా పంపిణీ చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ పటేల్ అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మరియు వీరశైవ లింగయత్ సమాజ్ రాయికోడ్ మండల అధ్యక్షుడు సంగమేశ్వర్ పటేల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, ఉప



సర్పంచ్, దుర్గయ్య, అంజి, రాజేందర్, నిరంజన్, మామిడిపల్లి శ్రీనివాస్ మరియు విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## డి.ధర్మారం వైద్య సిబ్బందికి యోగ శిక్షణ



రామాయంపేట మేజర్ న్యూస్:తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆదేశానుసారం జరుగుతున్న యోగ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా నేడు రామాయంపేట మండలం ధర్మారం లోని ప్రైమరీ హెల్త్ సెంటర్ లో డాక్టర్లు మరియు సిబ్బందికి యోగపై శిక్షణ ఇవ్వడం జరిగింది. నిద్రలేమి మరియు ఆగ్రహావేశాల నియంత్రణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాణి మనోహర, ఉజ్వల రాణి, శిక్షకులు మద్దెల భరత్, పంచాయితీ కార్యదర్శి మహేందర్, రేఖ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి



అక్బర్ పేట/ భూంపల్లి,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మోతే గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు. పండిట్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు అందరూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులతో పాటు క్రీడా మైదానం ఉంటుందన్నారు. పాఠ్య పుస్తకాలు,మధ్యాహ్న భోజన%శీ%, స్కూల్ యూనిఫామ్ లు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మమత ఎస్ఎంసి చైర్మన్ తార, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ , ఉపాధ్యాయులు అబ్రహం ,హరికృష్ణ ,మల్లేశం , సత్యనారాయణ రెడ్డి ,అంగన్వాడీ టీచర్స్ రమ ,స్వరూప రాణి ,మమతతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భవిత జూనియర్ కళాశాల విద్యార్థులను సన్మానించిన ట్రెండ్స్ యాజమాన్యం




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భవిత జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ లో అత్యధికం మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ట్రెండ్స్ యాజమాన్యం శుక్రవారం నాడు ఘనంగా సన్మానించడం జరిగింది. విద్యార్థులు సుమాయఫాతిమా, హర్షిత వాగ్దేవి, శ్రీజ, భవాని, రూతు, వరుణ్ కుమార్, వర్ష, అఫ్రీన్, టి. అంజలి విద్యార్థులను ట్రెండ్స్ యాజమాన్యం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ట్రెండ్స్ యాజమాన్యం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానించి, సర్టిఫికేట్, మెడల్స్ ను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ట్రెండ్స్ యాజమాన్యానికి భవిత కళాశాల తరఫున అభినందనలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రెండ్స్ క్లస్టర్ రూపక్ నాయక్, స్టోర్ మేనేజర్ సాయికుమార్, డిపార్ట్మెంట్ మేనేజర్ శ్యామ్ కుమార్, మరియు భవిత కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు మల్లేశం, వీరన్న చారి, నీలోపత్ రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# భూ భారతి చట్టం తో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## ◆ రెవెన్యూ సదస్సులను సందర్శించిన జిల్లా కలెక్టర్ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



తూప్రాన్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి చట్టం లో భాగంగా రెవెన్యూ సదస్సులకు రైతుల నుండి మంచి స్పందన వస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆయన శుక్రవారం తూప్రాన్ మండలంలో రావెల్లి గ్రామంలో మరియు మనోహరాబాద్ మండలంలో రంగాయపల్లి గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు. సదస్సులలో భాగంగా ఆయన రైతులతో మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం అని, ప్రతి భూ సమస్యకు భూ భారతి చట్టం ద్వారా శాశ్వత పరిష్కారం ఉంటుందని తెలిపారు. రైతుల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిశీలించి, రైతులకు అర్థం అయ్యే విధంగా భూభారతి చట్టం గురించి అవగాహన కల్పించారు. అన్ని భూ సమస్యలకు పరిష్కారం ఉంటుందని, అసైన్డ్ భూములు, సాదబైనామా మరియు పి ఓ టి ఇతర భూ సమస్యలను పరిష్కస్తామన్నారు.సాదాబైనామాల గురించి వివరిస్తూ ఇకపై ప్రభుత్వం సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేయుట వీలుపడదని, ఒకవేళ చేసిన ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరకే స్టాంప్ డ్యూటీ రుసుమును ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉ ఒటుందని దీనికి బదులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం మేలు అని తెలిపారు. ఇప్పటివరకు సాదాబైనామా ద్వారా జూన్ 2, 2014 లోపు కొనుగోలు చేసి గత 12 ఏండ్లుగా అనుభవం లో ఉంటూ 12-10-2020 నుండి 10-11-2020 మధ్య కాలం లో క్రమబద్ధీకరణ కోసం సన్న , చిన్నకారు రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్. డి. ఓ విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ రుసుమును వసూలు చేసి సర్టిఫికెట్ జారి చేస్తారు . హక్కుల రికార్డులో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. అలాగే సదస్సులు నిర్వహిస్తున్న అధికారులు మరియు రెవెన్యూ సిబ్బంది యొక్క నిర్వహణ తీరును పరిశీలించారు. భూ భారతి చట్టం తీసుకొచ్చింది రైతుల కోసమే అని వారి యొక్క సమస్యను విని వారికి అర్థం అయ్యేలా వివరించాలని , ఎటువంటి తప్పులు చేయకుండా పకడ్బందీగా సదస్సులు నిర్వహించాలని, రైతుల సమస్యలను పూర్తి వివరాలతో రికార్డులో నమోదు చేయాలని,ఆన్లైన్ నమోదు ప్రక్రియ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విధులలో తప్పని సరిగా ఉండాలని అవసరమైతే 6 గంటల వరకు ఉండి రైతుల దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమం లో తూప్రాన్ ఆర్. డి. ఓ జయ చంద్రా రెడ్డి, మనోహరాబాద్ తహశీల్దార్ చంద్ర శేఖర్ రెడ్డి, తూప్రాన్ తహసీల్దార్ కృష్ణ తూప్రాన్ ఆర్ ఐ ప్రేమ్ కుమార్, నవీన్ కుమార్, రెవెన్యూ సిబ్బంది మరియు సదస్సులు నిర్వహిస్తున్న ఇంచార్జీలు పాల్గొన్నారు.

# ఎంతో ఆదర్శవంతం మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి జీవితం

## : తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిద్ధా రెడ్డి




సిద్దిపేట:మేజర్ న్యూస్: ఎడ్ల గురువారెడ్డి జీవితం ఆదర్శవంతమైందని ఎడ్ల గురువారెడ్డి సేవలను,కీర్తిని కొనియాడారు తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిద్ధా రెడ్డి.సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యవస్థాపక సభ్యులు, సిద్దిపేట తొలి శాసనసభ్యులు ఎడ్ల గురువారెడ్డి 14వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని గురువారెడ్డి విగ్రహానికి కళాశాల ప్రిన్సిపల్ సునీతతో కలిసి పూలమాలవేసి గురువా రెడ్డిని స్మరించుకున్నారు సిద్దా రెడ్డి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సునీత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురువా రెడ్డి అన్న కుమారులు వెంకటరామిరెడ్డి,రామచంద్ర రావు,పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు డాక్టర్ పాపిరెడ్డి పాల్గొని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోదులుగా, సిద్దిపేట తొలి శాసన సభ్యులుగా,డిగ్రీ కళాశాల వ్యవస్థాపక సభ్యులుగా గురువారెడ్డి చేసిన కృషిని స్మరించుకున్నారు.చదువు విలువ తెలిసిన వారు కాబట్టే సిద్దిపేటలో డిగ్రీ కళాశాల స్థాపించుటలో కృషిచేసి ఈ ప్రాంతంలో లక్షలాది మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుటకు తోడ్పడ్డారని డాక్టర్ నందిని సిద్ధా రెడ్డి అన్నారు.తన జీతాన్ని,పెన్షన్ ని కూడా కళాశాల విద్యార్థుల సంక్షేమం కోసం ఏర్పాటు చేశారని కొనియాడారు.అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ గురువారెడ్డి వంటి ఆదర్శ మూర్తులు అందరికీ ఆదర్శమని వారి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుటకు కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కొమురవెల్లి అంజయ్య,జర్నలిస్ట్ సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు,డాక్టర్ సిహెచ్ మధు సూదన్,డాక్టర్ గోపాల సుదర్శనం పిట్ల దాసు,సూపరిండెంట్ శ్రీనివాస్ అధ్యాపకులు,విద్యార్థినీ, విద్యార్థులు,సిపిఐ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టీ మండలంలోని ఎంపీడీవో కార్యలయంలో కంగ్టీ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చలానే ఉద్దేశంతో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను శుక్రవారం అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని అన్నారు, గత బిఅర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు గత ప్రభుత్వ 10 ఏండ్ల పాలనలో కంగ్టీ మండల పరిధిలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదన్నారు మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్లను నిర్మాణాలు చేపట్టాలని పూర్తి చేయాలని నిర్మాణ దశను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తున్నారు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని నిరుపేద మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల ఎంపీడీవో మండల హౌసింగ్ అధికారులు మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




## ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి నీ కలిసిన : డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



గజ్వేల్ మెజర్ న్యూస్ : నూతనంగా నియమితులైన ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని శుక్రవారం సాయంత్రం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి కండువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సిద్దిపేట జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తూ పటిష్టతకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సూచించారు. అలాగే గతంలోని వివిధ సంఘటనలు, పరిచయాలను ఆయన గుర్తు చేస్తూ పార్టీ అభ్యున్నతికి సంబంధించి తన సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని త్వరలోనే కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయాలని సూచించినట్లు డిసిసి అధ్యక్షులు తూం కుంట నర్సారెడ్డి . ములుగు ఏఎంసీ వైస్ చైర్మన్ వర్గల్ మండల నాయకులు గజ్వేల్ నాయకులు కార్యకర్తలుపేర్కొన్నారు.

# చెట్ల ను నరికి వేత - అధికారుల నిర్లక్ష్యం!

**- వాల్టా చట్టం ఉల్లంఘున - ప్రజల్లో ఆవేదన**

**- సంగారెడ్డి పట్టణం బైపాస్ రోడ్డుపై ప్రభుత్వ స్థలంలో చెట్లను నరికివేత**



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలో ప్రభుత్వ స్థలంలో ఉన్న పచ్చదనాన్ని నిర్వారంగా నరికి వేస్తున్న దృష్ట్యా వాల్టా (వాల్టా) చట్టాన్ని స్పష్టంగా ఉల్లంఘిస్తున్న ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని అబ్కారీ కార్యాలయం ఎదురుగా, బైపాస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలంలో కొన్ని ప్రైవేట్ వ్యక్తులు అనుమతి లేకుండా చెట్లను నరికి వేస్తుండటంపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చెట్ల పెంపకానికి ప్రభుత్వం గతంలో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పచ్చదనాన్ని విస్తరించినా, ఇప్పుడు పచ్చదనం కోసం పెరిగిన ఆ చెట్లు కొన్ని స్వార్థపరుల చేతిలో నశిస్తున్నాయి. అనుమతి లేకుండా జరుగుతున్న ఈ చర్యలను ఆపకుండా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ద"ఇది పచ్చదనం పై దాడి. వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి ఇలా చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయి," అని స్థానికులు ఆవేదనతో అంటున్నారు.ప్రజల విజ్ఞప్తి ప్రకారం, చెట్లను నరికి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, బాధ్యులపై కేసులు నమోదు చేయాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా నిరోధించాలని వారు కోరుతున్నారు.

సంబంధిత అధికారులను ఈ విషయంలో స్పందించేలా చేయాలని, పచ్చదనం పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వ స్థలంలో జరిగే ఇలాంటి అక్రమాలపై ప్రజల అప్రమత్తత చాలా అవసరం.

**పచ్చదనం కాపాడుదాం - భవిష్యత్ తరాలకు పునాదులు వేసేద్దాం!**

## జీవితంపై మనస్థాపం చెంది ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : జీవితంపై మనస్థాపం చెంది చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.. పెద్ద శంకరంపేట ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కొత్తపేట గ్రామానికి చెందిన బేగరి రాజు (32) జీవితంపై మనస్థాపం చెంది తన పంట పొలంలోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు.. కొత్తపేట గ్రామానికి చెందిన బేగరి బాలమణితో గత 12 సంవత్సరాల క్రితం ఝరాసంగం మండలం కక్కెర వాడ గ్రామానికి చెందిన రాజుతో వివాహం జరిగిందన్నారు.. మృతుడు రాజు గురువారం భూమి విషయంలో తన సొంత గ్రామమైన కక్కెర వాడకు వెళ్లి తిరిగి కొత్తపేటకు చేరుకున్నాడన్నారు.. ఉదయం కాలకృత్యాలకు చేను దగ్గరికి వెళ్లి మనస్థాపంతో చెట్టుకు ఉరివేసుకొని చనిపోవడం జరిగిందన్నారు.. మృతునికి భార్య .. కుమారుడు కుమార్తె ఉన్నారని పేర్కొన్నారు.. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ తెలిపారు..

# ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి
## - అక్రమ నిర్మాణాలపై విచారణ కోరిన ఎం.ఎల్.ఏ. చింత ప్రభాకర్



సంగారెడ్డి మేజర్ న్యూస్: విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుండి కాపాడాలని కోరుతూ, సంగారెడ్డి శాసనసభ్యుడు చింత ప్రభాకర్‌కు సామాజిక కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. సంగారెడ్డి పట్టణంలోని సర్వే నెంబర్ 374లో ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేస్తూ, అధికారులకు తప్పుడు సమాచారం అందించి మున్సిపల్ అధికారుల నుండి అనుమతులు పొంది నిర్మాణాలు చేపట్టారని వారు ఆరోపించారు. ఈ క్రమంలో ఎం. శ్రీధర్, డి. త్రివిక్రమ్ రావు తదితర సామాజిక కార్యకర్తలు చింత ప్రభాకర్‌ను కలిసి, ప్రభుత్వం నిర్వహించే సామాజిక అవసరాల కోసం ఉపయోగపడే ఈ స్థలాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వారు పేర్కొన్న వివరాల ప్రకారం, సంబంధిత స్థలంలో ఇండ్లు లేకపోయినా ఉన్నట్టుగా చూపిస్తూ అధికారులకు తప్పుదారి పట్టించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి ఇంటి నంబర్లు పొంది, 59 జి.ఓ కింద రెవిన్యూ శాఖకు దరఖాస్తు చేశారు. అంతటితో ఆగకుండా, కల్వకుంట సర్వే నెంబర్ పేరుతో అనుమతులు తీసుకుని, అసలైన స్థలమైన సంగారెడ్డి సర్వే నెంబర్ 374లో అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారు.

దాదాపు 900 గజాల ప్రభుత్వ భూమిని ఐదుగురు వ్యక్తులు ఆక్రమిస్తున్నారని, ఈ విషయంపై మున్సిపల్, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, రాజకీయ ఒత్తిళ్ల కారణంగా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ మేరకు ఎం.ఎల్.ఏ. చింత ప్రభాకర్, సంఘటనపై అదనపు కలెక్టర్‌ను కలిసి విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎం.ఎల్.ఏ చింత ప్రభాకర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ భూములపై జరిగిన అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి, నిబంధనలకు విరుద్ధంగా భూములను ఆక్రమిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు. ప్రజల అవసరాలకు ఉపయోగపడే ఈ భూమిని కాపాడటం నా బాధ్యత" అని స్పష్టం చేశారు.

సంగారెడ్డి జిల్లాలో ఇలాంటి అక్రమాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# బెల్ట్ షాపులకు అడ్డా వాణి నగర్ గడ్డ

◆ వాణి నగర్ లో జోరందుకున్న బెల్టు షాపులు ◆ 24 గంటలు- మద్యం షాపుల ఓపెన్ ◆ వాణి నగర్ చుట్టూ పరిశ్రమలు ◆ విధుల్లోకి వెళ్లాలంటే జంకుతున్న మహిళలు ◆ మద్యం ఆకతాయిలతో బెంబేలు చెందుతున్న కాలనీ ప్రజలు ◆ ఎవరికైనా చెప్పుకోండి షాపులు బంద్ చెయ్యం ◆ ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న దృశ్యం ◆ పట్టి పట్టించుకోని పోలీసు యంత్రాంగం ◆ మితిమీరి పోతున్న మందుబాబులు ◆ నిత్యం వాణి నగర్లో లొల్లి లొల్లి ◆ 12 బెల్ట్ షాపులు ఉన్న ఏ ఒక్క బెల్ట్ షాపు ని సీజ్ చేయని అధికారులు






పటాన్ చేరు, మేజర్ న్యూస్ : అమీన్ పూర్ మున్సిపల్ పరిధి శ్రీ వాణి నగర్ కాలనీ అక్రమాలకు నిదర్శంగా మారింది,రోజురోజుకు వాణి నగర్ లో బెల్ట్ షాపుల జోరు మితిమీరిపోతుంది. 12 బెల్ట్ షాపులు నిత్యం ఏరులై పారుతున్న మద్యం అమ్మకాలు. అధికారులు వస్తుంటారు చూసి వెళ్ళిపోతుంటారు చర్యలు మాత్రం శూన్యం అంటున్న వాణి నగర్ ప్రజలు. వాణి నగర్ చుట్టూ పరిశ్రమలు 24 గంటలు మద్యం అందుబాటులో ఉంటుందని బోర్డులు ఏర్పాటు చేసి మరి అమ్ముతున్న వైనం అధికారుల అక్కడ వైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. రాత్రి అయిందంటే చాలు వాణి నగర్ లో లొల్లి- లొల్లి ,అంటూ బెంబేలు చెందుతున్న వానినగరు కాలనీ ప్రజలు, చుట్టు పరిశ్రమలు పరిశ్రమలకు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు కార్మికులు, రోజు నడుచుకుంటూ వెళ్లి విధులు ముగించుకొని నడుచుకుంటూ వస్తున్న సమయంలో మందుబాబుల వీరాంగం అంతో ఇంతో కాదండి ఆ రోడ్లపై వెళ్లాలంటేనే మహిళలు యువత చిన్నచితిక కాలనీ ప్రజలు బెంబేలు చెందుతున్నారు, ఇంత తతంగం నడుస్తున్న పోలీసులు- ఎక్సైజ్ అధికారులు ఏమి చేస్తున్నారు అంటూ ప్రశ్నిస్తున్నారు కాలనీ ప్రజలు, ఏ ఒక్క షాపులపై చర్యలు ఇంతవరకు తీసుకోకపోవడం గమనార్హం, అంటూ మండిపడుతున్నారు శ్రీవాణి నగర్ కాలనీవాసులు, శ్రీ వాణి నగర్ కాలనీ ప్రజలు సంతకాల సేకరణ ఏర్పాటు చేసి మద్యం షాపులను తొలగిద్దాం అంటూ నినాదాలు చేస్తూ ఎక్సైజ్ అధికారులకు విన్నవించిన కానీ పట్టించుకోవడం లేదు.

**వాణి నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ....**

అమీన్పూర్ మున్సిపల్ పరిధికి చెందిన శ్రీవాణి నగర్ కాలనీ ప్రజలు నిత్యం గొడవలతో సతమతం అవుతున్నాం, మందుబాబుల వీరాంగం రోజు రోజుకి చూడలేని పరిస్థితి ఏర్పడుతుంది- చిన్న పిల్లలు కిరాణా కొట్టుకు వెళ్దామంటే జంకుతున్నారు, నిత్యం మహిళా కార్మికులు యువత పరిశ్రమలకు నడుచుకుంటూ వెళ్తుంటే రోడ్లపై మందుబాబులు వీరాంగం సృష్టిస్తూ మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతున్నరూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన గంటల తరబడి రాని పరిస్థితి నెలకొంది వాణి నగర్ కు, ఇంత తతంగం జరుగుతున్న ఏ ఒక్క అధికారి ఏ రాజకీయ నాయకులు మా కాలని ప్రజలను పట్టించుకున్న పాపాన పోవడంలేదని వాపోతున్నారు.

# లబ్ధిదారులకు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎం.ఎల్.ఏ చింత ప్రభాకర్
## -డ్రైవర్స్ కాలనీకి చెందిన లబ్ధిదారునికి ఆర్థిక సాయం



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్) ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందజేస్తున్నారు. ఈ క్రమంలో సంగారెడ్డి పట్టణంలోని 34వ వార్డు, డ్రైవర్స్ కాలనీకి చెందిన డి. స్వరూప కంటి అనే లబ్ధిదారురాలికి, శస్త్ర చికిత్స కోసం మంజూరైన సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆమె కుమారునికి ఎం.ఎల్.ఏ. చింత ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సాధారణ ప్రజలకు ఆరోగ్య సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే సిఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. అవసరమైన వారు దరఖాస్తు చేస్తే, నిబంధనల ప్రకారం వారికి సాయం అందేలా చూడటం మన బాధ్యత" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శి ఆర్. వెంకటేశ్వర్లు, పెరుమాళ్ల నర్సిములు, నాయకులు జి.వి. శ్రీనివాస్, డి. త్రివిక్రమ్ రావు, సామాజిక కార్యకర్త ఎం. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. స్థానికంగా ఈ చర్యలకు స్పందనగా పలువురు ప్రజలు ప్రభుత్వ సహాయ నిధులు వలన వాస్తవంగా ఎంతోమందికి జీవన ఆశ వెలుగుతోంది అంటూ అభినందించారు.

# కొడకండ్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యకు ప్రతిష్టాత్మకంగా భావించే మరియు చిన్నారుల జీవితంలో ఒక చిరస్మరణీయమైన ఘట్టం అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ఆనందంగా, ఆహ్లాదంగా, ఘనంగా జరుపుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదునాల శ్రీనివాస్ తెలిపారు. వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల నూతన ఆశయాలను మేము పూర్తిగా నెరవేరుస్తామని, పూర్ణ పటన, శ్రావణ, వ్రన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాము అని తెలిపారు. శుక్రవారం 12 మంది విద్యార్థులు మా పాఠశాలలో అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రహేలా, కల్పన, సాధన, అంగన్వాడి టీచర్లు, రమ, ఆయాలు, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఎంతో సంతోషంగా పాల్గొనడం జరిగింది.

# స్విమ్మింగ్ పూల్ లో పడి వ్యక్తి మృతి

గుమ్మడిదల మేజర్ న్యూస్ : స్విమ్మింగ్ చేయడానికి వచ్చి స్విమ్మింగ్ పూల్ లో పడి వ్యక్తి మృతి ,చెందిన సంఘటన గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలోని ,అన్నారం గ్రామంలో చోటుచేసుకుంది. మృతుడు మేడ్చల్ జిల్లా, గాగిలాపూర్ కు చెందిన గులాం హుస్సేన్గా గుర్తింపు, తన ఇద్దరు పిల్లలతో కలిసి స్విమ్మింగ్ చేయడానికి వచ్చిన గులాం హుస్సేన్,ప్రమాదవశాత్తు నీట మునిగి మృత్యువాత పడ్డాడు, సంఘటన స్థలానికి చేరుకున్న, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# వట్టిపల్లి మండలం, షాహెద్ నగర్( గట్టుపల్లి) గ్రామంలో తీరిన నీటి సమస్య



వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్.వట్టిపల్లి మండలంలోని షాహెద్ నగర్ (గట్టుపల్లి) లో, ఆరోగ్య శాఖ మంత్రి (దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు గురువారం నాడు మంచినీటి కోసం బోరు వేయించినారు. బోరుబావిలో పుష్కలంగా నీరు రావడం చేత గ్రామ ప్రజలు. సంతోషపడుచున్నారు .మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి కు కృతజ్ఞతలు తెలిపినారు. గ్రామంలో నీటి సమస్య తీరినట్లు అయినది.

# 30 వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా సొంత నిధులతో మొరం ఏర్పాటు
## : కాంగ్రెసు నేత చంద్రిక కర్నాకర్

సంగారెడ్డి, మేజర్ న్యూస్: సంగారెడ్డి పట్టణంలోని 30వ వార్డు ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు చంద్రిక కర్నాకర్ హామీ ఇచ్చారు.

వార్డులో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని తన దృష్టికి తీసుకువస్తే, త్వరితగతిన పరిష్కారం చేస్తానని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇటీవలి రోజుల్లో అయ్యప్ప కాలనీలో రోడ్డు పరిస్థితి బహుదా దయనీయంగా మారింది. వర్షాకాలం సమీపిస్తున్న వేళ, కాలనీవాసులు రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ఈ అంశాన్ని గమనించిన కర్నాకర్, ఆలస్యం చేయకుండా తానే స్వయంగా నిధులు సమకూర్చి గుంతల మయమైన రోడ్డును చదును చేయించి, స్థానికులకు తాత్కాలిక సౌలభ్యం కలిగించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, "కాలనీలోని ప్రతి కుటుంబం సమస్యలపై నాకు అవగాహన ఉంది. ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా నేను వారితో ఎప్పుడూ ఉండి, అవసరమైన చోట సాయం అందిస్తాను," అని ఆయన స్పష్టం చేశారు.

కర్నాకర్ అందించిన ఈ తక్షణ సహాయం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి... పట్టించుకోని సంబంధిత అధికారులు

**- ముకుమ్మడిగా అడ్డుకున్న వెల్మకన్న గ్రామస్తులు...**
**- అధికారుల అండదండల నిర్వాకమే... వెల్మకన్న మాజీ సర్పంచ్ కాజీపేట రాజేందర్**



కౌడిపల్లి మేజర్ న్యూస్: ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న కూడా సంబంధిత అధికారులు పట్టించకోవడం లేదని ఇది కేవలం అధికారుల అండదండల నిర్వాకమెనని కౌడిపల్లి మండలంలోని వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ మరియు వెల్మకన్న గ్రామస్తులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌడిపల్లి గ్రామానికి చెందిన మోతీలాల్ గౌడ్ గతంలో సర్వే నంబర్ 447లో వాళ్ల నాన్న పేరు దుర్గాగౌడ్ పేరు మీద 1986వ సంవత్సరంలో సర్వే నంబర్ 447/1 లో 1:20 గుంటలు, 1991 వ సంవత్సరంలో మోతగౌడ్ S/o దుర్గా గౌడ్ పేరు మీద 447/1లో 1:00 ఎకర, 2009 వ సంవత్సరంలో 447/1 లో 1:00 ఎకర అసైన్డ్ పట్టా భూమి నిబంధనలకు విరుద్ధంగా నమోదు చేయించు కోవడం జరిగిందని గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్ అన్నారు. వెల్మకన్న గ్రామ శివారులో ఉన్న 447సర్వే నంబర్ లో ఒకే కుటుంబానికి ఒకే సర్వే నవంబర్ లో మూడు సార్లు పంచనామా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. భూమి లేని నిరుపేదలకు కాస్తులో ఉన్న అసైన్డ్ భూమికి పంచనామా చేసి ప్రభుత్వ అసైన్డ్ పట్టా ఇవ్వాలని నిబంధనలు ఉన్నాకూడా 2009 వరకు 20గుంటల భూమి కూడా కాస్తులో లేకున్నా కూడా రాజాకీయ నాయకుల అండదండలతో, రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూమిలో ఉన్న చెట్లను, రాళ్ళతో గుట్టలతో కూడిన ప్రభుత్వ భూమికి అసైన్ మెంట్ పట్టాను ఇవ్వడం ఎంత వరకు సమంజసమని వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ మరియు గ్రామ ప్రజలు ధ్వజమెత్తారు. ఈ విషంలో గతంలోను ఎన్ని సార్లు అధికారులకు విన్న వించుకున్న ప్రయోజనం లేకపోయిందని ఈ సంద్భంగా తెలియజేశారు. కాగా గతంలో తహశీల్దార్ కార్యాలయంలో ఎంఅర్ఓ లు గా పనిచేసిన సత్యనారాయణ, మాలతీ , విజయలక్ష్మి నుండి నేటి ఎంఅర్ఓ అంజనేయులు వరకు అందరికీ మా గ్రామస్తులు పిర్యాదు చెయ్యడం జరిగిందనీ ఆవేద%శీ% వ్యక్తం చేశారు. ఈ రోజు కోట్ల విలువైన భూమిని అడ్డ దారిలో అసైన్ మెంట్ పట్టా పొంది వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి జేసిబి తో రాళ్ళను, చెట్లను, మొక్కలను ధ్వంసం చేస్తున్న మోతీలాల్ పైన చట్టరీత్యా చర్యలు తీసుకుని వెల్మకన్న గ్రామానికి చెందిన



నిరుపేదల ఇండ్ల స్థలాల కోసం, లేదా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం ఇట్టి భూమిని కేటాయించాలని రాజేందర్ మరియు గ్రామస్తులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేందర్, వైస్ ఎంపిపి నవీన్ గుప్త, మాజీ వార్డ్ సభ్యులు కర్ణం బాగులు, బాల్ లింగం, అశోక్, గ్రామస్తులు రజనీ కాంత్ సాగర్, రాకేష్ , రాజు, రవి సాగర్, రాకేష్, దుర్గ్య, కర్ణం రాములు, మాణిక్య శ్రీనివాస్, కర్రోల మనోహర్, మధుసూదన్, పోశెట్టి, సుధాకర్, యేసు, వినోద్, ప్రభాకర్, రాజు, కిషన్, కృష్ణ , సాయిలు గ్రామ యువకులు పాల్గొన్నారు. ఈ విషయమై స్థానిక డెప్యూటీ తహశీల్దార్ జహీర్ వివరణ కోరగా నేడు వెల్మాకన్న గ్రామం లో నిర్వహించిన భూభారతి నిర్వహించడం జరిగిందని అక్కడ వచ్చిన గ్రామస్తులు ఈ విషయం తెలుపడంతో వెంటనే సంఘటన స్థలాన్ని వెళ్లి సందర్శించడం జరిగిందని, సంబంధిత వివరాలను పరిశీలించి పై అధికారులకు నివేదికను సమర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# జిన్నారంలో మహిళ కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న**
**తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాజు**



జిన్నారం మేజర్ న్యూస్:మహిళలు ఉచితంగా కుట్టు శిక్షణతో ఉపాధి అవకాశాలు పొందవచ్చని స్వరాజ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ అమీనా అంజుమ్ అన్నారు.గురువారం జిన్నారం లో గ్రామ స్వరాజ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాజు తో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ అమీనా అంజుమ్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలో ఒక ఉచిత కుట్టు శిక్షణకేంద్రాన్ని ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు నెలరోజులపాటు ఉచితంగా కుట్టుతో పాటు డిజిటల్ అవర్నెస్, శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధృవపత్రాలు అందిండంతో పాటు సబ్సిడీపై కుట్టుమిషన్లు అందచేస్తామని చెప్పారు. ఆసక్తిగల మహిళలు 7842853053, 6300084288లో సంప్రదించాలన్నారు. మహిళలు ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలనానరు. కో-ఆర్డినేటర్ సంధ్యారాణికి ఐడి కార్డు అందచేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, బ్యాంకు సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# మలేరియా,డెంగ్యూ వ్యాధులపై అవగాహన

# సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

**పాల్గొన్న కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి, డాక్టర్ నిర్మలా రెడ్డి**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి, డాక్టర్ నిర్మలారెడ్డిలు ఆరోగ్యం పరిశుభ్రత అంశాలపై 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాల వ్యాధులపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలు చుట్టూ ప్రదేశాలు నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు చేరి వ్యాధులకు కారణమవుతాయని హెచ్చరించారు. వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మున్సిపల్ ప్రజలు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ వో నర్సింలు, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, వైద్య ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్, మెప్మా సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, స్థానిక మహిళలు, కాలనీలా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను యూనిఫామ్ దుస్తులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని విధాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.. విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం.. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయిని మధు.. నాయకులు సురేందర్ రెడ్డి. నారా గౌడ్.. ఆర్ ఎన్ సంతోష్ కుమార్.. సుభాష్ గౌడ్.. ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్. విట్టల్ మారుతి రామకృష్ణ గౌడ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# మల్కాపూర్ లో అక్రమ నిర్మాణాలు

**- అనుమతులు లేకుండానే బహుళ అంతస్తులు**
**- పూర్తి అనుమతులు లేకుండానే ప్రైవేట్ స్కూల్ల నిర్మాణాలు**
**- అక్రమ నిర్మాలపై కలెక్టరేట్ చర్యలు తీసుకోవాలి**



సూర్య

23 May 2025 - Page 4

మల్కాపూర్ లో అక్రమ నిర్మాణాలు

కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ మల్కాపూర్ శివారులో వందల ఎకరాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం(%+%ం2) గ్రౌండ్ ఫ్లోర్ తో కలుపుకొని రెండు అంతస్తుల వరకు మాత్రమే భవనాలు నిర్మించాలి కానీ నిబంధనలకు విరుద్ధంగా వందల సంఖ్యలో గృహ నిర్మాణాలు ప్రైవేట్ పాఠశాల భవనాలు ఏదేచ్ఛగా పనులు జరుగుతున్న కన్నెత్తి చూడని పంచాయతీ అధికారులు గ్రామపంచాయతీ అధికారుల నుండి జిల్లా పంచాయతీ అధికారుల వరకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన వార్త కథనాలు రాసిన కనీసం స్పందించని అధికారుల అంతర్యమేమిటో వారికి తెలియాలి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# భూ భారతి చట్టంతో సమస్యలు పరిష్కారం

**తాసిల్దార్ దేవదాస్ - రాళ్లకత్వలో రెవెన్యూ సదస్సు**



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో శుక్రవారం రెవెన్యూ అధికారులు సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ దేవదాస్ ఆధ్వర్యంలో రైతుల నుంచి అధికారులు సిబ్బంది భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తాసిల్దార్ వెల్లడించారు. చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలోని రైతులో స్థానికుల నుంచి 20 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. జిన్నారం మండలంలో రెవెన్యూ సదస్సులు ముగిసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ, సిబ్బంది మౌలాలి, స్వప్న, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : ఎఫ్డీసీ మాజీ ఛైర్మన్, గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను మాల్కాపూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్న రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామల్లేశ్వర స్వామి వేద పండితులు రాహుల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిన్న రాజు మాట్లాడుతూ ప్రతాప్ అన్న నిన్ను నూరేళ్లు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మనోహరాబాద్ మాజీ ఎంపీపీ పురం నవనీత రవి, మాల్కాపూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్న రాజు, దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ వేద పండితులు రాహుల్, లింగారెడ్డి పేట్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, జింక నవీన్, నర్సింలు, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కార్పొరేట్ దోపిడీకి విద్యార్థులు బలి

◆ విద్య వ్యాపారంపై ప్రజల ఆగ్రహం ◆ విద్య విలువ లేకుండా భారీ ఫీజులు

◆ శ్రీ చైతన్య ఫీజుల భారం తల్లిదండ్రుల కష్టాలు : శ్రీ చైతన్య విద్యాలయాన్ని సీజ్ చేసిన ఎంఈఓ

పటాన్ చేరు మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మండలం రుద్రారం గ్రామంలో శ్రీ చైతన్య పాఠశాలను శుక్రవారం ఎంఈఓ నాగేశ్వర్ నాయక్ సీజ్ చేయడం జరిగింది. శ్రీ చైతన్య కార్పొరేట్ దోపిడికి విద్యార్థులు బలవుతున్నారు, తెలంగాణ రాష్ట్రంలో విచ్చల-విడిగా ఏర్పాటు అయిన కార్పొరేట్ నారాయణ, శ్రీ చైతన్య స్కూల్ ల దోపిడీ వ్యవహారం విద్యార్థుల ప్రాణాలను బలి కోరుతుంది. పేద- మధ్య-తరగతి విద్యార్థుల వద్ద లక్షల రూపాయలను దండుకుంటున్న, కార్పొరేట్ వ్యవస్థలు, ఆర్థికంగా మానసికంగా, విద్యార్థులను ముప్ప,తిప్పలు పెడుతున్న కార్పొరేట్ పాఠశాలలు, ఉజ్వాల భవిష్యత్తు, ఉండాల్సిన నవ యవ్వన బాల మొగ్గలని ర్యాంకుల పేరిట ఒత్తిడికి గురిచేసి హత్యలకు పాల్పడుతున్నట్టు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలు,



శ్రీ చైతన్య దోపిడి సంస్థలు పర్మిషన్ లేకుండా విద్యార్థుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్న సంఘటన తెలుసుకున్న పటాన్ చేరు ఎంఈఓ నాగేశ్వర్ నాయక్ శుక్రవారం పాఠశాలను సీజ్ చేయడం జరిగింది, మీరు ఇష్ట రాజ్యాంగ ఇలానే వ్యవహరిస్తే క్రిమినల్ కేసులు పెడుతామని తెలిపారు,



విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్ మాట్లాడుతూ... విద్యార్థుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్న శ్రీ చైతన్య కళాశాలను , సీజ్ చేయడం జరిగింది. ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్న సంఘటన మా దృష్టికి రావడంతో మేము డిఈఓ ఆదేశాల మేరకు పాఠశాలను సీజ్ చేయడం జరిగింది. అని ఆయన తెలిపారు. అనుమతి లేకుండా పాఠశాల నడపడం ,245 మంది విద్యార్థులకు అడ్మిషన్ తీసుకున్నందుకు పాఠశాలను సీజ్ చేసామని ఆయన తెలిపారు.

నవభారత్ నిర్మాణ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మెట్టు శ్రీధర్ మాట్లాడుతూ... కార్పొరేట్ పాఠశాలల దోపిడి నియోజకవర్గంలో మోత మోగుతుంది. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కు వినతిపత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, విద్యార్థులను ముక్కు పిండి వసూలు చేస్తూ, పేద మధ్య తరగతి కుటుంబాలను రోడ్డుపాలు చేస్తున్న, కార్పొరేట్ వ్యవస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఇక్రిశాట్ ను సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

### - ఇక్రిశాట్ ఇంటర్నేషనల్ స్కూల్ లో కుమారుడు అడ్మిషన్ కొరకు




రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ శుక్రవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణ పరిధిలోని ఇక్రిశాట్ లోని ఐఎస్ హెచ్ (ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్) ను సందర్శించారు. ఇక్రిశాట్ స్కూల్లో కుమారుడు మార్క్ శంకర్ ను చేర్పించేందుకు పవన్ ఇక్రిశాట్ కు వచ్చారు. ఇటీవల సింగపూర్లో అగ్నిప్రమాదంలో గాయపడిన మార్క్శంకర్ ను ఇక్రిశాట్ స్కూల్ లో పవన్ కల్యాణ్ చేర్పించనున్నట్లుగా సమాచారం. అన్నా లెజినోవా, పవన్ కల్యాణ్ ల కుమారుడైన మార్క్ శంకర్ సింగపూర్ లో సమ్మర్ కోర్సు చదువుతున్న క్రమంలో స్కూల్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడ్డాడు. ప్రమాదంలో మార్క్ శంకర్ కాళ్లు చేతులకు స్వల్పంగా గాయలయ్యాయి. పొగ పీల్చడంతో శ్వాసకోశ ఇబ్బందులకు గురయ్యాడు. ఈ సంఘటన తర్వాత మార్క్ శంకర్ ను ఇండియాకు తీసుకవచ్చి వైద్య చికిత్సలు అందించారు. మార్క్ శంకర్ పూర్తిగా కోలుకున్నాడు. మార్క్ శంకర్ ను ఇండియాలోనే స్కూల్ లో చేర్పించాలని భావించిన పవన్ కల్యాణ్ ఇక్రిశాట్ స్కూల్ లో అతడికి అడ్మిషన్ తీసుకున్నారని సమాచారం. ఇక్రిశాట్ స్కూల్ కు పవన్ కళ్యాణ్ వచ్చి వెళ్లడన్న సమాచారం బయటకు రావడంతో స్థానికంగా యువత, ప్రజలు చర్చించుకున్నారు.

# నూతన దాబా ప్రారంభోత్సవంలో పాల్గొన్న

## డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

### : మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల కేంద్రంలో నర్సింలు బ్రదర్స్ నూతనంగా ఏర్పాటు చేసిన జై దుర్గ భవాని ఫ్యామిలీ రెస్టారెంట్ మరియు దాబా హొటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం పాల్గొని నర్సిములు మరియు వారి సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి మరియు మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్ ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ జీవుల నాయక్ మండల పార్టీ అధ్యక్షులు సుభాష్ రావు పాటిల్ మాజీ ఎంపిటిసి రాఘవ చారి మాజీ ఎంపీటీసీ సిద్ధారెడ్డి రవీందర్ శంకర్ ముదిరాజ్ బీ.రాజు విద్యసాగర్ రెడ్డి అమృత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు



## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

### - మెదక్ రీజనల్ మేనేజర్ విజయ్ భాస్కర్



గజ్వేల్, మేజర్ న్యూస్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోను శుక్రవారం మెదక్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ డి విజయ భాస్కర్ డిపో ను సందర్శించి సంబంధించిన రికార్డులు పరిశీలించి డిపో ఆవరణలో మొక్క నాటడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... మహాలక్ష్మి టికెట్ పెట్టిన తర్వాత ప్రతి బస్సులో ప్రయాణీకుల ఎక్కువ కనిపిస్తున్నాయని ఆలాగే ఆర్టీసీ బస్సుల లో ప్రయాణం ముద్దు, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం వద్దు అని అన్నారు. ఆర్టీసీ డిపో ఉద్యోగస్తులు, ప్రతి ఒక ఉద్యోగస్తుడు ఎదైనా అవసరం ఉంటే స్వయంగా నాకు చెప్పవచ్చని రీజనల్ మేనేజర్ విజయ్ భాస్కర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ పావన్, ఎం ఎఫ్ జమీల్, డిపో సూపర్వైజర్లు, ఏడిసిలు కండక్టర్లు, డ్రైవర్లు, ఆర్టీసీ గ్యారేజ్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కంట్రోల్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ గ్రామ శివారులో ప్రత్యేక డ్రగ్స్ మరియు డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీలు శుక్రవారం నాడు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపుతే నేరమని ఇది ప్రమాదాలకు దారి తీస్తుందని స్థానిక ఎస్సై నారాయణ తెలిపారు మద్యం తాగి వాహనం నడుపుతే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈయొక్క తనిఖీలో వాచ్స్ డాగ్ ఇస్కాట్ విశ్వనాథ్ యోహాన్ మహమ్మద్ అఫ్రోజ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పట్లోళ్ల సంగమేశ్వర్



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్ : వట్టిపల్లి మండలము .మరువెల్లి గ్రామము. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ,పట్లోళ్ల సంగమేశ్వరును,, టిపిసిసి,ఉపాధ్యక్షుడిగా నియమించింది. సంగమేశ్వర్ ప్రముఖ న్యాయవాది. అనుభవముగల నాయకునిగా, స్కోర్ చైర్మన్గా ,అంచెలు అంచెలుగా రాజకీయంగా ఎదిగి ,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులలో,కార్యకర్తలలొ ఉత్తేజాన్ని నింపింది. గ్రామస్థాయి నాయకుని నుండి రాష్ట్ర స్థాయి నాయకునిగా ఎదగడం సంతోషించదగ్గ విషయం. సంగమేశ్వరును రాష్ట్రస్థాయి నాయకునిగా నియమించడా నికి కృషిచేసిన, రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహకు, కార్యకర్తలు, నాయకులు కృతజ్ఞతలు తెలిపినారు. మండల నాయకులు,శుక్రవారం నాడు, సంగమేశ్వరును, తన నివాసంలో కలసి, శాలువాతో సన్మానించినారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు ,వినయ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, ప్రశాంత్, ప్రవీణ్ గౌడ్, హబీబ్, యాదయ్య, రోహిత్, లోకేష్, కాజా, మొదలగు వారు పాల్గొన్నారు.